GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 288 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం : జూన్-08-2024 | పేజీలు : 3

గుడివాడలో ఉద్రిక్తత

- కొడాలి నాని ఇంటిపై కోడిగుడ్లతో దాడి

టీమీడియా, జూన్ 7,గుడివాడ:

తాజా మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఇంటిపై తెలుగు యువత శ్రేణులు దాడులకు పాల్పడ్డారు. శుక్రవారం కొంత మంది యువకులు కొడాలి నాని ఇంటి వద్దకు వెళ్లి రాళ్లు, కోడిగుడ్ల తో దాడి చేశారు. ఇంటిలోకి వెళ్లేందుకు యత్నించిన యువకులను పోలీసులు అడ్డుకున్నారు.ఎన్నికల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ఇచ్చిన మాటను నిలుపుకోవాలని డిమాండ్ చేస్తూ దాడులకు పాల్పడ్డారు. వైసీపీ ఐదేండ్ల పాలనలో ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసిన సమయంలో కొడాలి నాని టీడీపీ, జనసేన నాయకులపై తీవ్ర విమర్శలు చేశారు. అనేకసార్లు తిట్ల దండకంతో వార్తల్లో నిలిచారు. చంద్రబాబును, లోకేష్, పవన్‌కల్యాణ్‌పై వ్యక్తిగత దూషణలు చేశారు.ఇటీవల జరిగిన ఎన్నికల్లో సైతం ప్రచారంలో తాను ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని ప్రత్యర్థులకు సవాల్ చేశారు. 2014,2019లో వైసీపీ తరుపున పోటీ చేసి గెలిచిన నాని మొన్నటి ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి రాము చేతిలో ఓడిపోయారు.

సీఎంవోలో భారీగా మార్పులకు రంగం సిద్ధం

కసరత్తు చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

టీమీడియా, జూన్ 7,హైదరాబాద్:

ఎలక్షన్ కోడ్. ప్రభుత్వం అధికారంలోకొచ్చాక పాలనాయంత్రాంగం ప్రక్షాళనకు టైమే దొరకలేదు. అందుకే పార్లమెంట్ ఎన్నికలు అయిపోగానే పాలనపై ఫుల్ ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ సర్కార్. సీఎంవోలో మార్పులకు కసరత్తు చేస్తున్నారు సీఎం రేవంత్‌రెడ్డి. తెలంగాణలో ఉన్నతాధికారుల బదిలీలు భారీగా ఉండబోతున్నాయా? సీఎంవోలో కీలక బాధ్యతలు మారబోతున్నాయా? ఎలా ఉండబోతోంది రేవంత్ మార్క్ అఫీషియల్ టీం.ఎన్నికల కోడ్ ముగియడంతో పాలనపై పోకస్ చేయబోతోంది రేవంత్ సర్కార్. ఇందు కోసం అన్ని శాఖల్లో కీలక అధికారులను మార్చేయాలని ప్లాన్ చేస్తోంది. టాప్ టూ బాటమ్ అన్నట్లు అందరిని రిషపిల్ చేయాలనే ఆలోచనలో ఉంది తెలంగాణ ప్రభుత్వం. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ల వరకు మార్చేందుకు కసరత్తు చేస్తోంది.



సీఎంవో తోపాటుగా మిగిత అన్ని కీలక విభాగాల్లో మార్పులు చేసేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.డిసెంబరు నెలలో తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్.. పాలనపై పట్టు సారించేలోపే పార్లమెంటు ఎన్నికల కోడ్ వచ్చేసింది. మార్చిలోనే లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో గత ప్రభుత్వ హయాంలో పని చేసిన అధికారులనే కొనసాగించారు. దీంతో పాటుగా చాలా శాఖల్లో ఖాళీగా ఉన్న అధికారులను భర్తీ చేయాల్సి ఉంది. అధికారం మారిన వెంటనే ఉన్నతాధికారులను మార్చుస్తారన్న ప్రచారం జరిగినప్పటికీ ఆ దిశగా చర్యలు చేపట్టలేదు రేవంత్ సర్కార్. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో బదిలీలపై ముఖ్యమంత్రి పోకస్ చేశారు.ఇప్పటి వరకు జంబో ట్రాన్సఫర్స్ చేయకపోవడంతో ఈసారి భారీగానే బదిలీలు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ భారీగా మార్పులు చేర్పులు ఉంటాయని సమాచారం. వివిధ డిపార్ట్‌మెంట్లు, ఇతర రాష్ట్రాల నుండి డిప్యూటేషన్‌లో అధికారులను తీసుకువచ్చి సీఎంవోలో ఓఎస్డీలు, సెక్రటరీలుగా నియమించారు. పలు శాఖల బాధ్యతలను అప్పగించారు. కానీ ముఖ్యమంత్రి ఆశించిన స్థాయిలో వారి పెర్ఫామేన్స్ లేదనే టాక్ నడుస్తోంది. సీఎం స్వయంగా చెబితే తప్పా ఫైలు మూవ్ కావడం లేదనే ప్రచారం సచివాలయ వర్గాల్లో, మంత్రుల్లో, ఎమ్మెల్యేల్లో జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలోనే అధికారుల మార్పు తథ్యంగా కనిపిస్తోంది.

6వ ఫ్లోర్‌లో భారీగా అధికారుల మార్పులు..!

ఇక సీఎంవో అధికారుల్లో కీలక మార్పులు జరగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం సీఎం ప్రిన్సిపల్ సెక్రటరిగా ఉన్నా శేషాద్రి కేంద్ర సర్వీసులకు వెళ్లనున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వంలో అడిషనల్ సెక్రటరీ పోస్ట్‌కు సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి ఎంప్యానల్ అయ్యారు. గతంలో కూడా పీఎంవోలో పని చేశారు శేషాద్రి. ఇప్పుడు డిప్యూటేషన్ ఖరారు కావడంతో సీఎం వోకు కొత్త ప్రిన్సిపల్ సెక్రటరీ రానున్నట్లు తెలుస్తోంది. దీంతోపాటుగా ఇప్పుడు సీఎంవోలో ఉన్న చాలా మంది అధికారుల బాధ్యతలను కూడా మార్చాలని ప్రభుత్వం భావిస్తుందట. ఇందుకు ముఖ్యమంత్రి నుంచి క్లియరెన్స్ రాగానే అధికారులను మారుస్తారన్న ప్రచారం సచివాలయంలో జోరుగా సాగుతోంది.

సోనామసూరి పండించే రైతులకు కూడా బోనస్

- మంత్రి తుమ్మలనాగేశ్వరరావు

టీమీడియా, జూన్ 7,హైదరాబాద్:

రాష్ట్ర ప్రభుత్వం ఆహార భద్రతకు పూర్తిగా సహకరిస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆహార భద్రత తమ ప్రభుత్వ లక్ష్యం అని పేర్కొన్నారు. ప్రపంచ వరి శిఖరాగ్రసదస్సు హైదరాబాద్ తాజ్ హోటల్ వ్యవసాయ శాఖ మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో వరి ధాన్యం పండించే రైతులకు తమ ప్రభుత్వం విత్తనాలను అందిస్తుందని అలాగే కనీసం మద్దతు ధన కల్పిస్తుందని తెలిపారు. ఈ సీజన్ నుంచి సోనామసూరి పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ఉందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా 12 మిలియన్ ఎకరాలలో వరి ధాన్యాన్ని పండిస్తున్నారని ఆయన తెలిపారు. ద్వారా 26 మిలియన్ టన్నుల బియ్యం ఉద్యమం తెలిపారు తెలంగాణలో 225 వెరైటీ రైస్ ను పండిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుండి సోనామసూరి, సాంబ మ సూరి, హెచ్ఎంటి, 1010 బాయిల్డ్, ఐ ఆర్ 64 స్టీమ్ రైస్ వంటి పలు రకాలు ఎగుమతి అవుతున్నాయని తెలిపారు. తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్ అమెరికా బంగ్లాదేశ్ యునైటెడ్ లండన్ దేశాలకు ఎగుమతులు ఎక్కువగా అవుతున్నాయని ఆయన తెలిపారు.

మోదీని సన్మానించిన చంద్రబాబు, పవన్ కల్యాణ్

టీమీడియా, జూన్ 7,ఢిల్లీ:

ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం దేశ రాజధాని ఢిల్లీలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా తమ లోక్‌సభా పక్ష నేతగా మోదీని ఎన్డీయే నేతలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మోదీ మాట్లాడుతూ మిత్రపక్షాలకు కృతజ్ఞతలు తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీయే ప్రదర్శనపై హర్షం వ్యక్తం చేశారు. సుపరిపాలనతో ఎన్డీయే కూటమి అసలైన భారత్ స్ఫూర్తిని చాటుతుందని మోదీ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ ప్రధాని నరేంద్ర మోదీని ఘనంగా సత్కరించి శాలువా కప్పి దేవుడి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఎన్డీయే మిత్రపక్షాల నేతలు ఆయన వద్దకు వచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈక్రమంలోనే ప్రధానికి శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు, విజన్ 2047 దిశగా అడుగులు వేస్తున్న మోదీకి తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. భారత్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన మోదీ.. దేశాన్ని ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా నిలిపారని గుర్తు చేశారు. మోదీ సహా బీజేపీ అగ్రనేతలు ఆంధ్రప్రదేశ్‌కు భరోసా ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. వీడియో చూడండి%ఠ%మోదీ 15 ఏళ్ల దేశానికి ప్రధానిగా సేవలందిస్తారని.. 2014లో చంద్రబాబు చెప్పారని, అది నిజమైందని పవన్ కల్యాణ్ అన్నారు. యావత్‌దేశానికి మోదీ ప్రేరణ ఇచ్చారని, ఆయన మార్గదర్శనం వల్లే దేశం అభివృద్ధి చెందుతోందన్నారు. మరోవైపు, మోదీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముహూర్తం ఖరారయ్యింది. ఎల్లుండి సాయంత్రం 6 గంటలకు కొత్త సర్కార్ కొలువు తీరుతుంది. ఈ క్రమంలో ఇవాళ ఎన్డీఏ కూటమి నేతల కీలక సమావేశం జరగింది. ఇదే సమయంలో మంత్రి పదవులపైనా ఇంట్రస్టింగ్ చర్చ జరుగుతోంది.

సుంధిళ్ల బ్యారేజ్‌ని సందర్శించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

టీమీడియా, జూన్ 7,పెద్దపల్లి బ్యూరో :

పెద్దపల్లి జిల్లామంథని మండలం సిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలోని సుంధిళ్ల బ్యారేజ్‌నిరాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిశుక్రవారం సందర్శించారు. అధికారులను పలు విషాయలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సుంధిళ్ల, అన్నారం, మేడిగడ్డ బరాజ్‌లలో మరమ్మతు పనులు జరుగుతున్న విషయం తెలిసిందే.జూన్ చివరికల్లా పనులను పూర్తి చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా మేడిగడ్డలో ఢిల్లీకి చెందిన సెంట్రల్ సాయిల్ మెటీరియల్ రీసెర్చి స్టేషన్ (సీఎస్ఎంఆర్ఎస్) బృందం బుధ, గురువారాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నారు. నేటి నుంచి జస్టిస్ పీసీ ఘోష్ అన్నారం, సుంధిళ్ల, మేడిగడ్డ బరాజ్‌లను పరిశీలించి విచారణ జరుపనున్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన మోదీ

కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని వినతి

టీమీడియా, జూన్ 7,ఢిల్లీ:

ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నికైన నరేంద్రమోదీ.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తనను ఆహ్వానించాలని ఈ సందర్భంగా ఆయన రాష్ట్రపతిని కోరారు. ఆ మేరకు తనకు మద్దతిస్తున్న ఎంపీల పేర్లతో కూడిన జాబితాను సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము, మోదీ ఒకరికొకరు పుష్పగుచ్ఛాలు ఇచ్చిపుచ్చుకున్నారు. నరేంద్రమోదీకి రాష్ట్రపతి ఒక జ్ఞాపికను బహూకరించారు. ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా రాష్ట్రపతి ఆహ్వానం మేరకు ఈ నెల 9న రాష్ట్రపతి భవన్‌లో ముచ్చటగా మూడోసారి ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసేందుకు మోదీ సిద్ధమయ్యారు. ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు ప్రమాణస్వీకారం చేసేలా ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. ఆ రోజు ప్రధానితోపాటే కొందరు మంత్రులుగా కూడా ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నది.కేంద్రంలో ఈసారి బీజేపీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో మిత్రపక్షాలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నది. ఎన్డీఏ కూటమిలో టీడీపీ, జేడీయూ ప్రధాన భాగస్వాములుగా ఉన్నాయి. ఇవాళ ఉదయం ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలన్నీ కలిసి నరేంద్రమోదీని తమ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా ఎన్నుకున్నాయి. అనంతరం మోదీ పార్టీ కురువృద్ధులు ఎల్కే అద్వానీ, మురళీ మనోహర్ జోషిలను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌ను కలిశారు. చివరగా రాష్ట్రపతి ముర్మును కలిసి నూతన ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

దక్షిణాఫ్రికాకు మద్దతు తెలిపేందుకు యుఎన్ అనుమతి కోరిన స్పెయిన్

టీమీడియా, జూన్ 7,మాడ్రిడ్ :

ఇజ్రాయిల్ కేసులో దక్షిణాఫ్రికాకు మద్దతు తెలిపేందుకు అనుమతించాలని స్పెయిన్ ఐరాస కోర్టును కోరింది. ఈ మేరకు స్పెయిన్ విదేశాంగ మంత్రి గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. గాజాపై ఇజ్రాయిల్ సైనిక దాడులను కొనసాగిస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పెయిన్ విదేశాంగ మంత్రి జోస్ మాన్యుయెల్ అల్బరేస్ తెలిపారు. మధ్యప్రాచ్యం, గాజాలో తిరిగి శాంతిని స్థాపించాలనుకుంటున్నామని అన్నారు. శాంతి స్థాపన కోసం అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె)కి అన్ని దేశాలు మద్దతు తెలపాల్సి వుందని స్పష్టం చేశారు. స్పెయిన్ దక్షిణాఫ్రికాకు మద్దతు ప్రకటించిన మొదటి యూరోపియన్ దేశంకావడం గమనార్హం.గాజాపై ఇజ్రాయిల్ నరమేధాన్ని ఖండిస్తూ ఐసిజె కోర్టులో దక్షిణాఫ్రికా గతేడాది కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మెక్సికో, చిలీ, కొలంబియా, నికరగువా, లిబియా, పాలస్తీనాలు దక్షిణాఫ్రికాకు మద్దతు ప్ర కటించాయి.దక్షిణ గాజా నగరమైన రఫాపై సైనిక దాడులను నిలిపివేయాలని కోర్టు ఇజ్రాయిల్‌ను ఆదేశించింది. అయితే ఇజ్రాయిల్ ఈ ఆదేశాలను పాటించడం లేదు. తాజాగా గురువారం సెంట్రల్ గాజాలో నిర్వాసితులైన పాలస్తీనియన్లు తలదాచుకున్న పాఠశాల భవనంపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 23 మహిళలు, చిన్నారులు సహా 68 మంది మరణించినట్లు స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చని అన్నారు.గాజాపై ఇజ్రాయిల్ వైమానిక, సైనిక దాడులలో ఇప్పటివరకు 36,000 మంది పాలస్తీనియన్లు మరణించినట్లు గాజా ఆరోగ్య శాఖ ప్రకటించింది.

ఇలా ఉంటే పర్యాటకులు ఎందుకు వస్తారు?

- హరిత రిసార్ట్‌లపై మంత్రి జూపల్లి

టి మీడియా,జూన్ 7,హైదరాబాద్:

హరిత రిసార్ట్‌లు అధ్వానంగా ఉంటే పర్యాటకలు ఎందుకు వస్తారు అని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. హరిత తారామతి బారదారి రిసార్ట్ ను ఆయన పరిశీలించారు. హరిత హోటల్ రూమ్స్, హరిత రెస్ట్రారెంట్, పుష్పాంజలి ఆంఫి థియేటర్, ఆడిటోరియం, స్విమింగ్ ఫూల్, టాయిలెట్స్ ను తనిఖీ చేశారు. హరిత రిసార్ట్ నిర్వహణపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎంట్రెన్స్ దగ్గర గుంతలు పడ్డాయని, వెంటనే వాడి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. చెత్త చెదారాన్ని తొలగించాలని, ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.హరిత రిసార్ట్ నిర్వహణ, వసతుల కల్పనపై పర్యాటక శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. తారామతి బారదారి ప్రైమ్ లొకేషన్ లో విశాలమైన స్థలంలో ఉన్నప్పటికీ అనుకున్న స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి నిర్వహణలోపమే ప్రధాన కారణం అన్నారు. పర్యాటకులు, సందర్శకులకు మెరుగైన వసతుల కల్పనపై దృష్టి సారిస్తామన్నారు. ఆహ్లాదకరమైన వాతారవణం ఉండేలా హరిత హోటల్స్ ను తీర్చిదిద్దుతామని అన్నారు. మూడు, నాలుగు నెలల్లో వాటి రూపురేఖలను మారుస్తామని చెప్పారు. ప్రపంచ పర్యాటకులను ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా పని చేస్తామని, భవిష్యత్ లో గోల్కొండ ఫెస్టివల్ నిర్వహించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.

కవిత జ్యుడిషియల్ కస్టడీ 21 వరకు పొడిగింపు

టీమీడియా, జూన్ 7,న్యూఢిల్లీ :

ఢిల్లీ మద్యం కేసులో కల్వకుంట్ల కవిత జ్యుడిషియల్ కస్టడీని ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. ఈ కేసులో కవితపై సిబిఐ శుక్రవారం సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జ్‌షీటుపై మధ్యాహ్నం 2 గంటలకు విచారణ జరిగింది. అనంతరం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు కవిత జ్యుడిషియల్ కస్టడీని జూన్ 21 వరకు పొడిగించింది. ఈ సందర్భంగా కవిత జైలులో చదువుకోవడానికి తనకు 9 పుస్తకాలు కావాలని కోర్టును కోరింది. ఆమె విజ్ఞప్తిని కోరు కూడా అంగీకరించింది.

ఇరిగేషన్ ఫుడ్ అండ్ సివిల్ సప్లై శాఖ మంత్రికి ఘన స్వాగతం

టీ మీడియా, జూన్ 7, గోదావరిఖని ప్రతినిధి:

కాలేశ్వరం మేడిగడ్డ బ్యారేజ్ ని పరిశీలించడానికి వచ్చిన రాష్ట్ర ఇరిగేషన్ ఫుడ్ %డ% సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డికి శుక్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి సమావేశం వేళ కలకలం

- నకిలీ ఆధార్ కార్డులతో పార్లమెంట్‌లోకి ప్రవేశించేందుకు విఫల యత్నం

టీమీడియా, జూన్ 7,ఢిల్లీ:

మరికాసేపట్లో పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఎన్డీఏ కూటమి సమావేశం జరగనున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి ముందు అక్కడ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. కొందరు వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డులతో పార్లమెంట్‌లోకి ప్రవేశించేందుకు విఫల యత్నం చేశారు. కూటమి సమావేశం వేళ ఈ ఘటన ప్రస్తుతం తీవ్ర కలకలం రేపుతోంది.శుక్రవారం ఉదయం ముగ్గురు వ్యక్తులు నకిలీ ఆధార్ కార్డుల సాయంతో పార్లమెంట్ భవనం గేట్ నంబర్ 3 ద్వారా లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. వారి కదలికలు అనుమానాస్పదంగా ఉండటంతో భద్రతా సిబ్బంది వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. ముగ్గురు నిందితులు కాసిం, మోనిస్, సోయెబ్‌లుగా గుర్తించారు. వీరు ఉత్తరప్రదేశ్‌కు చెందిన కూలీలుగా విచారణలో తేలింది. ఈ మేరకు ముగ్గురిని అరెస్ట్ చేసి ఫోర్జరీ, మోసం కింద కేసులు బుక్ చేశారు. అరెస్టైన ముగ్గురు వ్యక్తులు పార్లమెంట్

కాంప్లెక్స్‌లో ఎంపీ లాంజ్‌ను నిర్మించేందుకు కాంట్రాక్ట్ తీసుకున్న డీ వీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌లో పనిచేస్తున్నట్లు సమాచారం.కాగా, నూతనంగా ఎన్నికైన ఎంపీలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ఇవాళ ఉదయం పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశానికి ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు చెందిన ఎంపీలు హాజరు కానున్నారు. కూటమి నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుపై ఈ భేటీలో ప్రధానంగా చర్చిస్తారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ కేవలం 240 సీట్లకే పరిమితం కావడంతో జేడీయూ, టీడీపీ సహా భాగస్వామ్య పార్టీల తోడ్పాటు అనివార్యమైంది. ఈ సమావేశంలో ఎన్డీఏ పక్ష నేతగా మోదీని ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. అనంతరం ఎన్డీఏ పక్ష నేతలను ఉద్దేశించి పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ప్రధాని మోదీ ప్రసంగించనున్నారు. రాత్రి 7 గంటలకు ఎన్డీయే కూటమి నేతలు రాష్ట్రపతిని కలవనున్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని రాష్ట్రపతికి ఎన్డీఏ ఎంపీలు సంతకాలతో కూడిన లేఖను ఇవ్వనున్నారు. జూన్ 9 సాయంత్రం 6 గంటలకు భారత ప్రధానిగా మూడోసారి మోదీ ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

కాంస్య పథకంను గెలిచిన బైకని గౌతమి

టీ మీడియా,జూన్ 7,ఎండపల్లి:

మండల కేంద్రం గ్రామానికి చెందిన బైకనీ గౌతమి రాష్ట్రస్థాయి యూత్ అథ్లెటిక్స్ పోటీలొ ఈనెల 6,7వ తేదీన హనుమకొండలొ జరిగిన అండర్ 18 విభాగంలో 3కెఎం రేస్ వాకింగ్ లొ పాల్గొని రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించి కాంస్య పథకాన్ని గెలిచింది.ఈ సందర్భంగా బైకనీ గౌతమిని జగిత్యాల జిల్లా అసోసియేషన్ కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి కోశాధికారి బైకని కొమురయ్య జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ మారేపల్లి కృష్ణారెడ్డి సీనియర్ క్రీడాకారులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని అభినందించారు.

కమ్ముకున్న కారు మబ్బులు

- భారీ వర్షంతో అన్నదాతల్లో ఆనందం

టీ మీడియా, జూన్ 7, మహానంది:

మండలంలో ఉన్నట్టుండి ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా ఆకాశంలో కారుమబ్బులు కమ్ముకున్నాయి. ఒక్కసారిగా నల్లటి కారుమబ్బులతో చీకటి వాతావరణం నెలకొంది. ఉన్నట్టుండి ఒక్కసారిగా ఆకాశంలో కారు మబ్బులు అలుముకునీ చిరుజల్లులతో కూడిన భారీగా వర్షం కురిసింది.దీంతో ప్రజలంతా ఇళ్ళల్లోనుంచి బయటికి వచ్చి చల్లటి వాతావరణాన్ని ఆస్వాదించారు. కొద్ది నిమిషాల పాటు చోటుచేసుకున్న ఘటన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ఒకసారిగా వర్షం కురవడంతో రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు.వరుణుడి రాకతో ఒక్కసారిగా వాతవరణం మారిపోయింది.ఖరీఫ్లో రైతులకు సరైన వర్షాలు పడకపోవడంతో, తీవ్ర నిరాశతో ఉన్నా రైతులకు ఈ వర్షం కొంతమేరకు ఊరటనిచ్చాయి. వర్షాలు సమృద్ధిగా పడితే భూగర్భ జలాలు పెరిగి తాగునీరు, సాగునీటి సమస్య తీరుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పలుచోట్ల పంట పొలాల్లో నీరు చేరడంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కురిసిన వర్షంతో మళ్లీ పంటలు జీవం పోసుకున్నట్లు కనిపించాయి.సుమారు గంట పాటు ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అర్బన్ బ్యాంక్ చైర్మన్ పీఠం బీఆర్ఎస్ కైవసం

టీమీడియా, జూన్ 7,సిరిసిల్ల:

సహకార అర్బన్ బ్యాంక్ చైర్మన్ పదవి బీఆర్ఎస్ కైవసమైంది. చైర్మన్‌గా రాపెల్లి లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్‌గా అడ్డగట్ల మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింగిల్ నామినేషన్ దాఖలుతో చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఏకగ్రీవమైంది. కాగా, కొత్తగా ఎన్నికైన పాలకవర్గానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారుసిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల్లో బీఆర్ఎస్ జయకేతనం ఎగురవేసింది. 12 డైరెక్టర్ స్థానాలకు గురువారం జరిగిన ఎన్నికల్లో 8 స్థానాల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందగా, ఇద్దరు ఇండిపెండెంట్లు, బీజేపీ, కాంగ్రెస్ తరపున ఒక్కో అభ్యర్థి గెలుపొందారు. గెలిచిన ఇద్దరు ఇండిపెండెంట్లలో ఒకరు గుడ్ల సత్యానందం బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటించారు. దీంతో బీఆర్ఎస్

మద్దతుదారుల సంఖ్య 9కి చేరింది. ఈ క్రమంలో చైర్మన్, వైస్ చైర్మన్ పదవుల కోసం బీఆర్ఎస్ ప్యానల్ మాత్రమే నామినేషన్ దాఖలు చేసింది. సింగిల్ నామినేషన్ దాఖలు కావడంతో చైర్మన్, వైస్ చైర్మన్ల ఎన్నిక ఏకగ్రీవమైంది.

ఫలించిన కేటీఆర్ వ్యూహం

అర్బన్ బ్యాంకు ఎన్నికల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యూహం ఫలించింది. ఎన్నికల ముందు రెండు రోజులుగా ఓటర్లకు స్వయంగా ఫోన్ చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కేటీఆర్ చేసిన అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఓటర్లు బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించారు. దీంతో వారికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

ఎంపిల జీతాలు.. ఇతర అలవెన్సులు ఎంతంటే ..?

టీమీడియా, జూన్ 7,న్యూఢిల్లీ :

దేశవ్యాప్తంగా 2024 సార్వత్రిక ఎన్నికల హడావుడీ ముగిసింది. ఎన్నికల ఫలితాల్లో ఎన్‌డిఎ కూటమి 293 సీట్లు సాధించగా, అంతే ధీటుగా పోటీ ఇచ్చిన ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ 232 స్థానాల్లో విజయం సాధించింది. మరి కొన్ని రోజుల్లో ఎంపిలు లోక్‌సభలో కొలువుతీరనున్నారు. అయితే ఎంపిలు పొందే జీతం, అలవెన్సులు ఓసారి పరిశీలిద్దాం..

ఎంపిల జీతాలు

ఓ ఎంపి నెలకు రూ. లక్ష రూపాయల సగటు జీతం పొందనున్నారు. ద్రవ్యోల్బణం రేట్లు, జీవన వ్యయ ప్రమాణం పెరగడంతో ఇటీవల 2018లో ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వారి జీతాలను పెంచుతున్నట్లు ప్రకటించింది.

ఎంపిల అలవెన్సులు (కేటాయింపులు), ప్రోత్సాహకాలు

ప్రతి ఎంపి నియోజకవర్గ అలవెన్స్ కింద ప్రతి నెల రూ. 70,000 పొందనున్నారు. తమ నియోజకవర్గంలో కార్యాలయాల నిర్వహణ, ఇతర ఖర్చుల కోసం కేటాయించనున్నారు.

ఆఫీస్ ఖర్చులు

ఆఫీస్ ఖర్చుల కింద రూ. 60,000 పొందనున్నారు. స్టేషనరీతో పాటు టెలికమ్యూనికేషన్ సిబ్బంది జీతాలు చెల్లించనున్నారు.

ట్రావెల్ అలవెన్స్

ట్రావెల్ అలవెన్స్ కింద ఎంపిలు, వారి కుటుంబ సభ్యులు దేశంలో ఎక్కడికైనా 34 సార్లు విమానంలో ప్రయాణించవచ్చు. అధికారిక, వ్యక్తిగత ప్రయోజనాల కోసం రైల్వేలో ఫస్ట్ క్లాస్‌లో ప్రయాణం కల్పిస్తోంది. ఎంపిలు తమ నియోజకవర్గాల పరిధిలో రోడ్డు మార్గంలో ప్రయాణించేటపుడు మైలేజ్ అలవెన్స్‌ను క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంది.

హౌసింగ్, అధికారిక వసతి

ఎన్నికైన ఎంపిలు ఐదేళ్ల పదవీ కాలంలో ప్రధాన ప్రాంతాలలో వారి నివాస అద్దెను ప్రభుత్వం భరిస్తుంది. సీనియారిటీని అనుసరించి .. బంగ్లాలు, ఫ్లాట్స్, హాస్టల్ రూమ్స్ కేటాయిస్తుంది. అధికారిక వసతిని తిరస్కరిస్తే.. హౌసింగ్ అలవెన్స్ కింద నెలకు రూ. 2,00,000 క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంది.

వైద్య సదుపాయం

కేంద్ర ప్రభుత్వ వైద్య పథకం (సిజిహెచ్ఎస్) కింద ఎంపితో పాటు వారి కుటుంబసభ్యులు ఉచిత వైద్య సదుపాయాన్ని పొందుతారు. ఈ పథకం కింద ప్రభుత్వ ఆస్పత్రులు లేదా ప్రైవేట్ ఆస్పత్రులను ఎంచుకోవచ్చు.

ఫోన్ మరియు ఇంటర్నెట్

ఏడాదికి 1,50,000 ఉచిత టెలిఫోన్ కాల్స్‌ను కేటాయిస్తారు. అలాగే నివాసానికి, ఆఫీసుకి ఉచిత హై స్పీడ్ ఇంటర్నెట్ సదుపాయం పొందుతారు.

వాటర్ అండ్ ఎలక్ట్రిసిటీ

50,000 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 4,000 కిలో లీటర్ల ఉచిత నీరు కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది.

రోజువారీ అలవెన్స్

ఇవి కాక, పార్లమెంటరీ సమావేశాలు, కమిటీ సమావేశాల సమయంలో ఎంపిలు రాజధానిలో ఉన్నప్పుడు బస, ఆహారం, ఇతర ఖర్చుల కోసం రోజువారీ భత్యం కింద రూ.2,000 పొందనున్నారు.

దంచికొట్టిన వాన-తెగిన రోడ్డు

- రైల్వే బ్రిడ్జి కింద చేరిన నీరు

టీమీడియా, జూన్ 7,తుగ్గలి :

కర్నూల్ జిల్లా మండల కేంద్రమైన తుగ్గలిలో శనివారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. తుగ్గలిలో 56.2 వర్షపాతం నమోదయింది. దీంతో తుగ్గలి చెరువులోకి భారీగా నీరు చేరాయి. మామిళ్ల కుంట తుగ్గలి రోడ్డు పూర్తిగా తెగిపోయింది. రైల్వే బ్రిడ్జిలోకి నీరు ఎక్కువగా చేరడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఊరు చుట్టూ ప్రక్క భారీ వర్షం రావడంతో చిన్న చిన్న కుంటలు నీరు చేరిపోయాయి. మామిల్ల కుంట రోడ్డు తెగిపోవడంతో తుగ్గలి మామిళ్ళకుంటకు రాకపోకలు నిలిచిపోయాయి. మామిళ్ల కుంటికి పోయే ప్రజలు పత్తికొండ, ఎద్దులదొడ్డి, కోతి కొండమీదగా గ్రామానికి చేరుకుంటున్నారు. రైల్వే బ్రిడ్జి కింద నీరు అధికంగా ఉండడంతో బ్రిడ్జి దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రజలు తమ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తాం

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నా రెడ్డి

టీమీడియా, జూన్ 7,హైదరాబాద్, జూన్ 7 :

సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగియడంతో పాలనా పరమైన అడ్డంకులు తొలగాయని, ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. చిన్నా రెడ్డి తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్‌లో శుక్రవారం నుంచి పునః ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంలో చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కారణంగా సుమారు 3 నెలల సుదీర్ఘ విరామం తరువాత ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించారుఅన్ని విభాగాలకు సంబందించి మొత్తం 373 దరఖాస్తులు నమోదయ్యాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120 దరఖాస్తులు, విద్యా శాఖకు సంబందించి 43, మున్సిపల్ శాఖకు సంబందించి 43, హోం శాఖకు సంబందించి 29, పౌరసరఫరాల శాఖకు సంబందించి 18, ఇతర శాఖలకు సంబందించి 120 దరఖాస్తులు అందినట్లు ప్రజావాణి అధికార వర్గాలు తెలిపాయి. ప్రజావాణి ప్రత్యేక అధికారి, మున్సిపల్ శాఖ సంచాలకులు దివ్య, ఇతర అధికారులు ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు స్వీకరించారు.

కల్వకుర్తి పీఎస్ పరిధిలో భారీగా బెల్లం పట్టి వేత

టీమీడియా, జూన్ 7,కల్వకుర్తి:

నాటుసారాను తుదిముట్టించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎక్సైజ్ శాఖ ముమ్మర దాడులు నిర్వహిస్తున్నది. ఇందులో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో కురుమిద్ద క్రాస్ రోడ్డులో కారులో అక్రమంగా తరలిస్తున్న బెల్లాన్ని) ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. బెల్లాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు చేపట్టారు.హైదారాబాద్ గంజ్ మార్కెట్ నుంచి కారులో అక్రమంగా తరలిస్తుండగా తనిఖీ చేసి 12బ్యాగుల్లో 360 కిలోల బెల్లాన్ని, 40 కిలోల అల్లం, నాలుగు లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ జె.వెంకటరెడ్డి తెలిపారు. నిందితులు కొత్తపల్లి తండాకు చెందిన కాట్రావత్ రవి, వెంకటాపూర్ తండాకు చెందిన జగన్ నాయక్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ దాడిలో సీఐ శంకర్‌తోపాటు కల్వకుర్తి సీఐ వెంకటరెడ్డి, మహేష్, నార్య, రఘు, భిక్షపతి పాల్గన్నారు.

సంతృప్తి వ్యక్తం చేసిన రాష్ట్ర అధిష్టానం

టీ మీడియా,జూన్ 7, గోదావరిఖని ప్రతినిధి:

ఇటీవలే పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా రామగుండం అసెంబ్లీ బిజెపి పనితీరుపై రాష్ట్ర అధిష్టానం సంతృప్తి వ్యక్తం చేసిందని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం గోదావరిఖని బిజెపి కార్యాలయంలో రామగుండం అసెంబ్లీ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి బూతుల నుండి పనితీరుని మండల అధ్యక్షులు, ఇన్చార్జీలతో సమీక్ష నిర్వహించారు. ఒక్కొక్క బూతు నుండి ఓటింగ్ సరళి వచ్చిన ఓట్లను ఓటు బ్యాంకుగా మలుచుకునే స్థాయి తగ్గిన ఓట్లకు కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఏ విధంగా అధిగమించాలని విషయాలను క్షుణ్ణంగా విచారణ చేశారు. 65 బూతులలో కాంగ్రెస్ కంటే బిజెపికి ఎక్కువ ఓట్లు పోల్ అయిన నాయకుల కృషిని అభినందించారు. సమీక్ష అనంతరం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి మండల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి నాయకుల దగ్గర నుండి కింద స్థాయి భూదు నాయకుల దాకా ప్రతి ఒక్కరూ ఛాయ శక్తుల కష్టపడిన విధానం ఎన్నికల ఫలితాల్లో ప్రస్ఫుటమైంది అన్నారు. రాష్ట్ర అధిష్టానం రామగుండం పనితీరుపై సంతోషం వ్యక్తం చేసిందని సునీల్ రెడ్డి పేర్కొన్నారు. ఆరు నెలల్లో 57 వేల మెజారిటీ పూర్తిగా తగ్గించి బరాస వైపు మల్ల కుండ చూసిన కందుల సంధ్య రాణి నాయకత్వాన్ని కొనియాడారు. బిజెపి అర్బన్ కే పరిమితం అనే ముద్రని అంతర్గాం, పాలకుర్తి మండలాల్లోని ప్రజలు పెద్ద ఎత్తున బిజెపి వైపు నిలబడేలా చేసిన విధానం ఇలాగే కొనసాగించాలని, హర్షం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కోఆర్డినేటర్ సంజీవ్, మండల ఇన్చార్జి తో పాటు కుమారస్వామి, లక్ష్మీనరసయ్య, మహేష్, రమేష్ ,నవీన్ గౌడ్, సతీష్, గుండబోయిన భూమయ్య, బాణాల స్వామి పాల్గొన్నారు.

పరీక్ష నిర్వహణలో నిబంధనలను పాటిస్తూ పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

జూన్ 9న (ఆదివారం) నాడు జరిగే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి 10 బట్టల లోపు పరీక్ష కేంద్రంలో హాజరుకావాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ పవర్ తెలియజేశారు.. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై (నేడే శుక్రవారం) ఉదయం అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కలిసి రూట్ ఆఫీసర్లు. ఫ్లైయింగ్ స్క్వాడ్. డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ గ్రూప్1 ప్రిలిమీనరి పరీక్ష నిర్వహణ కు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇచ్చిన నియామక నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని స్పష్టంగా వివరించారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లో అనుమతించాలని 10 గంటలకు గేట్లు మూసివేయాలని అన్నారు. గ్రూప్1 ప్రీమినరి పరీక్ష నిర్వహణలో నీయమ నిబంధనలను పాటిస్తూ 100% పకడ్బందీగా నిర్వహించాలి. వీధుల పట్ల నిర్లక్ష్యం చేస్తేమాత్రం చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, వనపర్తి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్, వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి, రూట్ ఆఫీసర్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ ఆస్తులపై దాడులు దురదృష్టకరం

- జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

టీమీడియా, జూన్ 7,విజయనగరం :

ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేయడం దురదృష్టకరమని, ప్రజాస్వామ్యంలో విధ్వంసకర చర్యలు సరైనవి కావని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ వారి కార్యాలయంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) మీడియా సమావేశంలో మాట్లాడారు. గురువారం విజయనగరం కేంద్రంలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి పరిసరాలలో కూటమి నాయకులు విధ్వంసకర సంఘటనలు పాల్పడడం చాలా బాధాకరమన్నారు. ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేయడం దురదృష్టకరమని అన్నారు. కొత్తవలస మండలం ఉత్తరా పల్లి గ్రామంలో గ్రామ సచివాలయం మరియు రైతు భరోసా కేంద్రంలో శిలాఫలకాలు ధ్వంసం చేసి ప్రభుత్వ ఆస్తికి నష్టం చేకూర్చడం ప్రజాస్వామ్యంలో హేయమైన చర్యని అన్నారు. ప్రజాస్వామ్యంలో విధానపరమైన చర్యలే తప్ప, విధ్వంసకర చర్యలకు తావులేదని తెలిపారు. ఈ విధ్వంసకర ఘటనలను జిల్లా అధికారి యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లామని, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా జరిగిన ఈ దాడులపై చర్యలు తీసుకోవాలని కోరామని తెలిపారు. జిల్లాలో అక్కడక్కడ మా కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసే వాతావరణము కలిగించినప్పటికీ.. మా కార్యకర్తలను సమన్వయంగా వ్యవహరించాలని మేము సూచించామన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పడేటప్పుడు ఇటువంటి సంఘటనలు మామూలే కానీ, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదని కూటమ నాయకులు తమ కార్యకర్తలను అదుపు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వెలమ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, చీపురుపల్లి జడ్పిటిసి ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడుతో కలిసి పాల్గొన్నారు.

ఎంబిబిఎస్ సీటు సాధించిన విద్యార్థిని సత్కారము చేసిన సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా, వనపర్తి మండలం ఆప్పాయిపల్లి గ్రామానికి సంబంధించిన పత్రికా విలేఖరి, న్యాయవాది అయిన మాధవరావు కుమార్తె ప్రణతి సిందే కు ఎం.బి.బి.ఎస్ లో సీటు వచ్చిందని తెలిసి శనివారం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు వారి స్వగృహంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఇంతకు ముందు కూడా ఇంటర్లో మంచి మార్కులు సాధించిన ఈ విద్యార్థినికి ఐక్యవేదిక సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ....విద్యాప్రర్తి అయిన వనపర్తిలో మంచి విజ్ఞులు అయిన విద్యార్థులు మంచి మార్కులతో వనపర్తి పట్టణానికి, జిల్లాకు పేరు తెస్తున్నారని వారిని ప్రోత్సహిస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక పలుమార్లు సన్మానం చేయడం జరిగింది, ఇకముందు కూడా సన్మానాలు చేయడం జరుగుతుందని, విద్యార్థులను, విద్యార్థినీ లను ప్రోత్సహించడంలో ఐక్యవేదిక ముందుంటుందని మంచి మార్కులు, సీట్లు వచ్చిన ప్రతి విద్యార్థిని, ప్రోత్సహిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఐక్యవేదిక కోరుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఐ జిల్లా నాయకులు రమేష్, గోపాలకృష్ణ, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్త గొల్ల శంకర్, నాయకులు శివకుమార్, ఆనంద్, బొడ్డుపల్లి సతీష్, మాధవరావు దంపతులు తదితరులు పాల్గొన్నారు.

బడిబాట కార్యక్రమం

టీ మీడియా,జూన్ 07, పెద్దపల్లి:

పెద్దపల్లి జిల్లా మంథని మండలం అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశా లలో బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ నగర్ వార్డ్ లో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ మండల సుగుణ ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ సభ్యులు హాజరై ప్రారంభిం చారు.బడిబాట కార్యక్రమం సంద ర్భంగా మొదటి రోజు ప్రతిజ్ఞ చేశారు.వార్డ్ లో ఉన్న బడీ డు పిల్లలను అంగన్వాడి. స్కూల్లో చేర్పించాలని అన్నారు.ఈ సందర్భంగా మహిళలతో మానవహారం నిర్వహించారు.శుక్రవారం అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు, మండల సుగుణ,ఆయా రాజేశ్వరి,ఆశ కార్యకర్త బొడ్డెల్ల రాధ,మహిళా సంఘాల సభ్యులు,పీక సరిత,కాచర్ల కళావతి, అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్ర మంలో పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు పరిష్కరించాలి

- జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డికి వినతి

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కారానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేయాలని డబుల్ బెడ్రూం కాలనీవాసులు జడ్పీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి కాలనీవాసులు వెళ్లి చైర్మన్ దృష్టికి డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని బ్లాకులకు మాత్రమే మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం ఉందని, మిగతా బ్లాక్ లకు మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు, వీధిలైట్ల సమస్య ఉందని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ లేక బహిర్భూమికి పొలాల్లోకి వెళ్తున్నారని, రాత్రి సమయాల్లో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్య ఉండడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్రూం కాలనీకి రావడం లేదని, వనపర్తి పట్టణంలోనే అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జెడ్పీ నిధులు కేటాయించి మిషన్ భగీరథ పనులు, సెప్టిక్ ట్యాంక్ పనులు ప్రారంభించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్ రెడ్డి, మండ్ల రాజు, సాయిలీల, మునీరుద్దీన్, శ్రీనివాసులు, వినోద్, గౌడ్, రాజేశ్వరి, జమీల్ తదితరులు పాల్గొన్నారు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కార్యాలయం
- అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ కి వినతి

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

బ్యూలా ఒలివియా ల్యాండ్స్కేప్ డెవలపర్లు ఐడిఓసి కలెక్టరు కార్యాలయం గార్డెనింగ్ కాంట్రాక్టర్ క్రింద పనిచేస్తున్న కార్మికులకు ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్. హెల్త్కార్డు నిమిత్తం ప్రతి వ్యక్తి నుండి డబ్బులు వసూలు చేసి 2 సంవత్సరాలుగా ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్. కు జమ చేయకుండా సకాలంలో బ్యాంకు అక్కౌంట్ ద్వారా వేతనాలు ఇచ్చేవిదంగా చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకొనుటకై ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిటి శ్యామ్, జిల్లా అధ్యక్షులు పి విశ్వం బాబు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని ఏవో కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టరు కార్యాలయంలో గార్డెనింగ్ యందు గత రెండు సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఈ యొక్క కాంట్రాక్టరు గార్డెనింగ్ పనులు చేస్తున్న కార్మికులనుండి ప్రతి వ్యక్తి నుండి రూ..2,300/- ఈ.ఎస్.ఐ. పి.ఎఫ్., హెల్త్ కార్డు నిమిత్తం వసూలు చేస్తున్నారు. కాని గత వసూలు చేసికూడా రెండు సంవత్సరాలు కావస్తున్నా కూడా నేటివరకు వాటిని ఈ.ఎస్.ఐ. పి.ఎఫ్., కు జమ చేయలేదు. కార్మికులకు హెల్త్కార్డులు, ఐ.డి. కార్డులు ఇవ్వలేదు. ఈ ఏజెన్సీ ఈ కనీస నియమ నిబంధనలు పాటించడంలేదు. సదరు కాంట్రాక్టరు కార్మికులకు ప్రతినెల వేతనాలు ఇవ్వకుండా 2-8 నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తున్నాడు. దీనితో ఇదే వృత్తిపై ఆధారపడుతున్న కార్మికుల కుటుంబం గడవక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఈ.ఎస్.ఐ. పి.ఎఫ్., కు జమచేయనందున హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు లేనందున భవిష్యత్తులో కార్మికులకు భద్రతపరమైన ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం వున్నది.కావున పై కాంట్రాక్టరుపై తగు విచారణ జరిపి గత రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న కార్మికులనుండి. రెండు సంవత్సరాల క్రితం ఈ.ఎస్.ఐ. సి.ఎఫ్., హెల్త్ కార్డుల నిమిత్తం డబ్బులు వసూలు చేసి నేటివరకు జమ చేయనందున తగు చర్యలు తీసుకొని వెంటనే ఈ.ఎస్.ఐ., పి.ఎఫ్.. ఈ్న జమచేసి, హెచ్కార్డులు, ఐ.డి. కార్డులు ఇప్పించి కార్మికులకు సకాలంలో వేతనాలు ఇచ్చేటట్లు తగు చర్యలు తీసుకొని వారికి న్యాయం చేయగలరని కోరారు. సదరు కాంట్రాక్ట యొక్క కాంట్రాక్ట్ కాలపరిమితి అయిపోయినది. మళ్ళీ రెన్యూవల్ చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నందున ఇట్టి కాంట్రాక్టర్కు మళ్ళీ కాంట్రాక్టు ఇవ్వకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించే కాంట్రాక్టరుకు కాంట్రాక్ట్ ఇవ్వగలరని ఇంటర్నేషనల్ ఉమెన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిటి శ్యామ్, జిల్లా అధ్యక్షులు పి విశ్వంబాబు కోరారు.

మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలి

- కొమ్ము చెన్న కేశవులు మహాజన్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం వనపర్తి జిల్లా జిల్లా కేంద్రంలోని శ్రీలక్ష్మి కృష్ణ ఫంక్షన్ లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పి అనుబంధ సంఘాల జిల్లా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా అజ్జపాగ లక్ష్మణ్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ (ఎం ఎస్ పి)వనపర్తి జిల్లా కన్వీనర్ మాట్లాడుతూ జూలై 7 నాడు ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరిగే మాదిగల కవాతును విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కవాతు మాదిగల ఆత్మగౌరవనికి ప్రతీకగా ప్రతి ఒక మాదిగ చూడాలని, లక్షలాది మంది మాదిగలు ఈ కవాతుకు హాజరై విజయవంతం చెయ్యాలని పిలుపునివ్వడం జరిగింది. అలాగే గ్రామ కమిటీల నిర్మాణాలు చేపట్టాలి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకత్వం గ్రామగ్రామాన తిరిగి నూతన కమిటీలు నిర్మాణం చేసి, జెండా గద్దెలు నిర్మాణం చేసి మాదిగలను ఏకం చేసి మాదిగల కవాతుకు సన్నహద్ధం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సమావేశంలో గంధం గట్టయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా అనుబంధ సంఘాల సమన్వయకర్త, మంద నరసింహ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, గంధం లక్ష్మయ్య మాదిగ
ఎం ఎస్ రాష్ట్ర నాయకులు, గట్టు స్వామి మాదిగ ఎం ఎస్ పి వనపర్తి జిల్లా కో కన్వీనర్,సిరివాటి శ్రీనివాసులు ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షులు ఎర్రవల్లి భాస్కర్ ఎస్సీ ఉపకులాల రాష్ట్ర కార్యదర్శి,సోంబాబు మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి, మొలకలపల్లి పరశురాముడు మాదిగ ఎం ఎస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు, దండు శీను మాదిగ ఆత్మకూరు మండల అధ్యక్షులు,కృష్ణ మాదిగ ఆత్మకూరు మండలం ఉపాధ్యక్షులు మొగులన్న,ఎమ్మార్పీఎస్ నాయకులు,పెరుమల రామకృష్ణమాదిగ, పానగల్ మండల అధ్యక్షులు, సిరిగిరి శ్రీనివాసులు, సిరివటి రామకృష్ణ, చెన్నయ్య మాదిగ, రాజు మాదిగ, దినేష్ మాదిగ దండోరా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలను అక్రమంగా రవాణా చేసే వారిపై కఠిన చర్యలు

- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా సరిహద్దు గుండా పశువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి జిల్లాలో మూడు చెక్ పోస్టులు ఏర్పాటు.
అక్రమంగా పశువులు తరలిస్తున్నట్లు సమాచారం ఉన్నచో పోలీసులకు తెలియచేయాలి. ఎవరైనా అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా రవాణా చేస్తున్నట్లు దృష్టికి వస్తే సంబంధిత పోలీసులకు, 100, లేదా కంట్రోల్ రూమ్ 63039 23200 కు సమాచారం అందించాలే తప్ప, స్వయంగా వెళ్లి అక్రమంగా అడ్డుకోనీ గొడవలు సృష్టించినట్లయితే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఒక ప్రకటనలో తెలియజేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమంగా పశువులను రవాణా చేసే అవకాశం ఉన్నందున, పోలీసులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సమన్వయంతో జిల్లా లో మూడు చెక్ పోస్ట్ ల ను నిర్వహించి ఎలాంటి అక్రమ తరలింపునకు పాల్పడకుండా ముందస్తుగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బక్రీద్ పండుగను శాంతి పూర్వకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి ప్రణాళికలతో కార్యచరణ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో గోపాల్పేట మండలంలోని బుద్ధారం గండి దగ్గర, పెద్దమందడి మండలం నేషనల్ హైవే మోజర్ల దగ్గర, పెబ్బేరు బైపాస్ దగ్గర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి నిరంతరం వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రధాన పశువుల సంతలో పశువుల రవాణాకు కావాల్సిన అనుమతి పత్రాలు తనిఖీలు నిర్వహించి, అనుమతులు లేని వాటిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలిపారు. వధశాలకు అనుమతి లేని పశువులను, దూడలు, గోవులను అక్రమంగా రవాణా చేయడం చట్టరీత్యా నేరమని పశువుల వ్యాపారులు ఈ సున్నితమైన అంశాన్ని గమనించాలన్నారు. పశువులను ఒకచోట నుండి మరొక చోటికి తరలించడానికి పశువైద్యాధికారి ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా వెంట ఉండాలన్నారు, పశువుల సంతలో కొనుగోలు చేసిన పశువులను తీసుకొని వస్తున్నట్లయితే వాటిని అమ్మినా వారి వివరాలు, సంబంధిత పశువైద్యాధికారి ధ్రువీకరించిన ఆరోగ్య, రవాణాకు అనుమతి పత్రాలను తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.రవాణా చేస్తున్న సమయంలో పశువులకు ఎలాంటి హాని తలపెట్టిన, హింసించిన చట్టప్రకారం తరలిస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకునే అధికారం పోలీసులకు, పశుసంవర్ధక శాఖ అధికారులకు ఉంటుంది. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలు చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసులకు సహకరించాలని సూచించారు, పండగలు పూర్తయ్యేవరకు అదనంగా పెట్రోలింగ్ వాహనాలతో జిల్లా అంతటా నిఘా పెట్టినట్లు తెలిపారు, జిల్లా ప్రజలకు సంపూర్ణ శాంతి పూర్వకమైన వాతావరణం కల్పించేందుకు జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారన్నారు. శాంతిభద్రతల సమస్యలులేని జిల్లాగా గుర్తింపు పొందడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతతో జిల్లా అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

బడి బాట కార్యక్రమం విజయవంతము చేద్దాం

- ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్

టీ మీడియా జూన్ 7, చిన్నంబావి:

మండలం గడ్డ బస్వాపూర్ గ్రామం లోని ప్రాథమిక పాఠశాల నందు 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధిచిన బడి బాట కార్యక్రమం లో భాగం గా ఏర్పాటు చేసినా మీటింగ్ లో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్, మాట్లాడుతూ బడి బాట కార్యక్రమం రాష్ట్ర విద్యా శాఖ ప్రణాళిక ప్రకారం జూన్ 6వ తేది నుండి 19 వ తేది వరకు ప్రతి రోజు గ్రామం నందు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లు కలిసి ప్రతి ఇంటి ని సందర్శించి బడి ఈడు ఉన్న పిల్లలను అందరిని బడిలో చేర్చే విధంగా తల్లితండ్రులకు వివరించి చెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న అన్ని రకాల వసతులు అనగా ఉదయం పూట అల్పాహారం, ఉచిత ఆరోగ్య పరీక్షలు, పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్, మధ్యాహ్న భోజనం, మొదలైన అంశాలపై అవగాహన కల్పించి అధిక సంఖ్య లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్చి బడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అన్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయులు అధిక అర్హత కలిగి ఉన్నారు. కావున బడి బయట ఉనా పిల్లలు అందరినీ కూడా ప్రభుత్వ స్కూల్ లా లోనే చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, తో పాటు అంగన్వాడీ టీచర్ వేనమ్మ, అంగన్వాడి ఆయా పుష్పవతి, తదితరులు పాల్గొన్నారు.

జూన్ 10న సదరం స్లాట్ బుకింగ్

- డి.ఆర్.డి.ఓ. - ఆర్.రవీందర్

టి మీడియా,జూన్ 7,పెద్దపల్లి బ్యూరో :

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జూన్ 10న సోమవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఆర్.రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జూన్ 13న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, దృష్టి లోపం, వినికిడి లోపం ఉన్నవారు జూన్ 20న నిర్వహించు క్యాంప్ స్లాట్ కొరకు, శారీరక అంగ వైకల్యం గలవారు జూన్ 27నాటి క్యాంప్ స్లాట్ కొరకు జూన్ 10న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారులు మీసేవ సదరం స్లాట్ బుకింగ్ రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని డి.ఆర్.డి.ఓ. ఆర్.రవీందర్ ప్రకటనలో తెలిపారు.



గ్రూప్ -వన్ ప్రిలిమినరీ రాత పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్

- జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

ఆదివారం నాడు గ్రూప్-1 ప్రిలిమినరీ రాత పరీక్ష వనపర్తి జిల్లా లో (17) కేంద్రాల వద్ద సిఆర్పిసి 144 సెక్షన్ విధించడం జరిగింది. నాడు ఉదయం 6నుండి సాయంత్రం 6 గం: వరకు అమల్లో ఉంటుంది. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని,పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దు అని పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థులనుద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే 2 గంటల ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి
సూచించారు.

బందోబస్తు వివరాలు

పరీక్షా కేంద్రాల చుట్టూ 360 డిగ్రీ ఆవరణలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది పరీక్షా కేంద్రాలకు సమీపంలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగింది డీఎస్పీ/01, సీఐలు /02, ఎస్ఐలు/17, ఏఎస్ఐలు/ హెడ్ కానిస్టేబుళ్ల/ మహిళా కానిస్టేబుళ్లు/ హెూంగార్డులు 109 మొత్తం పోలీస్ అధికారులు సిబ్బంది 136 మందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.03 రూట్ మొబైల్స్, ఏర్పాటు చేయడం జరిగింది.
గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష రాసే అభ్యర్థులకు సూచనలు పరీక్ష వేళలు: ఉదయం 10:30 నుండి మద్యాహ్నం 1:00 గంఎల వరకు నిర్వహించబడుతుంది.
అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి 8:00 గంల వరకే చేరుకోవాలి.
ఉదయం 10:00 గం?ల తర్వాత పరీక్షా కేంద్రం గేట్లు మూసి వేయబడుతాయి.ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించరు.పరీక్షా కేంద్రంలోకి బ్యాగులు, సెల్ ఫోన్లు, స్మార్ట్ ఫోన్లు, వాచ్లు, క్యాలిక్యులేటర్ తదితర ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించరు.అభ్యర్థులు తమ వెంట పరీక్ష హాల్ టికేట్, మరియు పెన్ మాత్రమే తీసుకురావాలి.
పరీక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్స్ లాప్టాప్ లు పెట్టుకోవడానికి ఎటువంటి క్లాక్ రూమ్ సదుపాయాలు ఉండవు.అభ్యర్థులు తమ హాల్ టికెట్ పై పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అంటించుకొని రావాలి. లేనిచో పరీక్షకు అనుమతించరు.
అభ్యర్థులు తమ హాల్ టికెట్ లో ఉన్న అన్ని సూచనలు తప్పకుండా చదువుకొని పాటించాలి. హాల్ టికెట్ తో పాటు ఎటువంటి ఐడెంటిటీ ప్రూఫ్లు అక్కర్లేదు. ్ల పరీక్షకు బయోమెట్రిక్ అటెండెన్స్ (ఆధార్ వేలి ముద్రలు) తప్పనిసరి.ప్రాథమిక పరీక్షకు బయోమెట్రిక్ వేలిముద్రల హాజరు నమోదు చేస్తారు. కాబట్టి మెహిందీ, టాటూలూ వేసుకొని పెట్టుకోవద్దు.విద్యార్థులకు పరిశుద్ధమైన నీరు, హాలుకు దగ్గరలో అందుబాటులో ఉంచబడును.
పరీక్ష వేళలు ముగిసేవరకు అభ్యర్థులు హాల్ లోనే ఉండవలెను. అభ్యర్థులు తమ రూమ్ నెంబర్ కేటాయించిన సీటు వద్దకు చేరుకొని ప్రశ్నాపత్ర కోడ్ ను పరిశీలించుకోవాలి. మరియు అందరు అభ్యర్థులను ఒకేసారి బయటికి పంపిస్తారు.
అభ్యర్థులు ఎగ్జామ్ విధి నిర్వాహణలో ఉన్నవారు తప్ప ఎవరినీ పరీక్ష మెయిన్ గేట్ దాటి లోపలికి అనుమతించబడరు.
అభ్యర్థులందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుంది. అభ్యర్థులందరినీ స్క్రీన్ చేసి క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి పంపించడం జరుగుతుంది. మొత్తం 4843 మంది అభ్యర్థులు హాజరవుతున్నారు. మొత్తం వనపర్తి జిల్లాలో వనపర్తి పట్టణంలో 15 సెంటర్లు కొత్తకోట నందు రెండు సెంటర్లు ఉన్నవి.

పాలకులు మారిన మారని గ్రామ ప్రజల కష్టాలు

టీ మీడియా, జూన్ 7, వనపర్తి బ్యూరో :

గత 25 సంవత్సరాల నుంచి శిలాఫలకాలకే పరిమితమైన ముక్కిడిగుండం గ్రామం, కొల్లాపూర్ మండలం, నాగర్ కర్నూల్ జిల్లా పెద్ద వాగు బ్రిడ్జి వరద వస్తే రాకపోకలకు అంతరాయం.నేటికి తీరని ముక్కిడిగుండం గ్రామ ప్రజల కష్టాలు.చిన్న చినుకు పడ్డా బుసలు కొట్టే ముక్కిడిగుండం పెద్దవాగు, గాంధ్రింపుకు చిగురుటాకులా వనికిపోతూ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బతుకులీడుస్తున్న ముక్కిడిగుండం గ్రామ ప్రజలు. వర్షకాలం వొస్తే ముక్కిడిగుండం వాగును దాటాలంటే కన్నమ్మ కష్టాలు పడుతున్నా ముక్కిడిగుండం గ్రామ ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గ్రామ యువకులు గంగం మల్లేష్ యాదవ్ సమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు.

గుండె పోటుతో యువకుడు మృతి

టీ మీడియా,జూన్ 7,ఎండపల్లి:

మండలం రాజరాంపల్లి గ్రామానికి చెందిన సిరిపురం రాజేశం, పైడిపెల్లి లొని తన అక్క వాళ్ళ ఇంటికి వెళ్లగా ఆకస్మాతుగా గుండె నొప్పి రావడం.వల్ల అక్కడే కుప్ప కూలి పోయాడు వెంటనే కుటుంబ సభ్యులు గమనించి హాస్పటల్ కు తరలించగా మార్గమద్యంలో మృతి చెందాడు మృతు నికి భార్య కొడుకు7సం , కూతురు3సం,వున్నారు కుటుంబ సభ్యుల రోధనలతో గ్రామంలో విషాద ఛాయలు ఆలుమూకున్నాయి.

అరుణమ్మకి పుష్పగుచ్చము ఇచ్చి అభినందనలు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి

టీ మీడియా, జూన్ 7, అమరచింత ప్రతినిధి :

మహాబునగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి నూతనంగా ఎంపీగా గెలిచిన డీకే అరుణమ్మ ఈనెల 8 వ తారీకున దేశ రాజధాని ఢిల్లీ లో నరేంద్ర మోదీ సమక్ష్యంలో పార్లమెంట్ సభ్యురాలిగా ప్రమాణం చేయడానికి ఢిల్లీ కి బయలుదేరుతున్న అరుణమ్మ కి పుష్పగుచ్చము ఇచ్చి అభినందనలు తెలుపుతూ, ఆ శక్తీ స్వరూపిణీ అయినటువంటి మాతా జోగులాంబ అమ్మగారి ఆశీస్సులతో 18 వ లోక్సభలో కొలువుదీరే కేంద్ర మంత్రి వర్గంలో స్థానం సంపాదించుకొని, కేంద్ర మంత్రిగా తెలంగాణాలో అడుగుపెట్టాలని శుభాభివందనములు తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి .

గోశాలకు విద్యుత్ మోటార్, పైపులు విరాళం

టీ మీడియా, జూన్ 07, మహానంది:

మహానంది పుణ్యక్షేత్రంలోని గోశాల లోని గోవులకు అవసరమైన పశుగ్రాసాన్ని పెంచేందుకు విద్యుత్ మోటారు పైపులను విరాళంగా అందజేశారు. శుక్రవారం కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన బొగ్గరపు సుబ్రహ్మణ్యం, రెడ్డి సుమిత్ర దంపతులు సుమారు రూ.1 లక్ష విలువ గల విద్యుత్ మోటార్, పైపులను అందజేయగా, ఆలయ ఏఈవో వెంకటేశ్వర్లు, గోశాల పూజారి శరభయ్యల ఆధ్వర్యంలో, దాతల చేత పరికరాలకు, వేద పండితులు రవిశంకర్ అవధాని, హనుమంతరాయ శర్మలు పూజలు చేసి దేవస్థానానికి అందజేశారు.